RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే


CINEMA

QUICK TODAY

quicktodaynews.com

శుక్రవారం 3 జనవరి 2025





### ధనుష్ కొత్త సినిమా

## ఫస్ట్ లుక్ విడుదల

గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

### త్రిబాణధారి బార్బరిక్‌తో

## ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్



టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

### బాలయ్య

## కొత్త పాట రిలీజ్

సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.





### లవ్ స్టోరీని


## రివీల్ చేసిన క్రీర్తిసురేష్

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

### సెన్సార్ పూర్తి చేసుకున్న

## గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. కియరా అద్వాని, అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





### పెళ్లి చేసుకున్న

## పుట్టబుమ్మ సింగర్

బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయోన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకోచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com